SAKSHI
Launch of B.Tech. Courses

చెన్నై | గురువారం | ఆగస్టు | 1 | 2019 సాక్షి

# 'శ్రీరామచంద్ర'లో కొత్తగా బీ.టెక్ కోర్సులు




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ ప్రత్యూష్ పాండా

- ప్రారంభించిన ఛాన్స్‌లర్ వెంకటాచలం

టీ.నగర్: శ్రీరామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో కొత్తగా బీ.టెక్ కోర్సులను ఛాన్స్‌లర్ వెంకటాచలం బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నై, విప్రో, టాలెంట్ యాక్విజేషన్, డైరెక్టర్, వి.విశ్వనాథన్, ఐఐటీ మద్రాసు, కంప్యూటర్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), ప్రొఫెసర్ ప్రత్యూష్ పాండా, చెన్నై అమెజాన్ ఇండియా, డైరెక్టర్ ఆఫ్ ఇంజినీరింగ్ టీ. మణికంఠన్, యూనివర్సిటీ ఆఫ్ హౌస్టన్ (యుఎస్ఏ) రీసెర్చ్ అసోసియేట్ ప్రొఫెసర్, సుందర్ శ్రీనివాసన్ విచ్చేశారు. ఇందులో పరిశ్రమలకు సిద్ధంగా మానవ వనరులు అనే అంశంపై ప్రసంగించారు.

ప్రొఫెసర్ ప్రత్యూష్ పాండా మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో సాధించిన ఫలితాల ద్వారా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అధిగమించవచ్చన్నారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రజల్లో సందిగ్ధమైన అభిప్రాయం ఉన్నా డ్రైవర్ లేకుండా ప్రయాణించే కార్లు, నిర్దిష్ట అభిప్రాయాలను నమోదు చేయడం, ప్రశ్నలకు సమాధానం ఇచ్చే రోబోలు వీటి కిందికి వస్తాయన్నారు. శ్రీరామచంద్ర విద్యాసంస్థలో ఒకే రోజు ఇంజినీర్లు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పనిచేస్తున్నందున, ఆస్పత్రిలో రోగుల చికిత్సలకు సంబంధించిన సమస్యలను సాంకేతికంగా పరిష్కరించేందుకు వీలుంటుందన్నారు. కార్యక్రమంలో ముందుగా ఫ్యాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ప్రొవోస్ట్, ప్రొఫెసర్ వి. రాజా స్వాగతోపన్యాసం చేశారు. రాబోయే 10 ఏళ్లలో కొత్తగా ప్రవేశపెడుతున్న కోర్సులు అనేక పరిశ్రమలకు ఉపయోగకరం కానున్నట్లు తెలిపారు. అలాగే, ఇవన్నీ అనేక ప్రజల జీవితాలను ప్రభావితం చేయనున్నట్లు తెలిపారు. ఛాన్సలర్ విఆర్ వెంకటాచలం అతిథులను ఉచితరీతిన సత్కరించి ప్రసంగించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి. విజయరాఘవన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంజినీరింగ్‌పై విద్యార్థులకు ఆసక్తి సన్నగిల్లుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో శ్రీరామచంద్ర బీ.టెక్ కోర్సుల్లో ఉన్న మొత్తం 120 సీట్లలో 115 భర్తీ అయినట్లు తెలిపారు. ఇందులో రీసెర్చ్ డీన్, ప్రొఫెసర్ ఎస్‌పి త్యాగరాజన్, డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొఫెసర్ మహేశ్ వాహిమూడి పాల్గొన్నారు.